# మీ కళ్లముంగిట అభివృద్ధిని చూడండి

**నియోజకవర్గ ప్రగతి కోసం పనిచేసిన వాళ్లను ఆశీర్వదించండి**

**కల్లూరు మండల ప్రచారంలో ఖమ్మం ఎంపీ నామా**

**రాజకీయ అవకాశవాదుల పట్ల అప్రమత్తంగా ఉండండి: సండ్ర**

**అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి సండ్రను గెలిపించండి: సంభాని**



చంద్రుపట్లలో ప్రచారరథంపై ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సండ్ర, ఎంపీ నామా

కల్లూరు, నవంబర్ 17: నియోజకవర్గ ప్రజలందరూ వారి కళ్ల ముంగిట అభివృద్ధిని చూడాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు కోరారు. అదే సమయంలో నియోజకవర్గ ప్రగతి కోసం పనిచేసిన వాళ్లను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కల్లూరు మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌లతో కలిసి చంద్రుపట్ల, రఘునాథబంజరు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సండ్ర అహర్నిశలూ శ్రమించారని, సత్తుపల్లిని అన్ని రంగాల్లో ముందుంచారని వివరించారు. సీఎం కేసీఆర్ సహకారంతో రూ.1,000 కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దిన ఎమ్మెల్యే సండ్రను మరోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. రాజకీయ అవకాశవాదుల పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పే వారికి బుద్ధిచెప్పాలని కోరారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని గమనించిన పార్టీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి ఎర్రబోయినపల్లి, పేరువంచ, ముగ్గు వెంకటాపురం, కొర్లగూడెం, నారాయణపురం, పెద్దకోరుకొండి తదితర గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాలెపు రామారావు, బీరవల్లి రఘు, కట్టా అజయ్‌బాబు, సింగిశాల పద్మ, ప్రసాద్, పుసులూరి శ్రీనివాసరావు, పోట్రు కిరణ్, గొల్లమందల ప్రసాద్, కాటంనేని వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, కువ్వారపు విజయ్‌రావు, అంజన్‌రావు, పెడకంటి రామకృష్ణ, బోబోలు లక్ష్మణ్‌రావు, కొరకొప్పు ప్రసాద్, సీహెచ్ కిరణ్, మేకల కృష్ణ, వల్లభనేని శ్రీనివాసరావు, వల్లభనేని భాస్కరరావు, వల్లభనేని మధు, దేవరపల్లి భాస్కరరావు, జక్కంపూడి కిశోర్, శీలంశెట్టి కిరణ్, కాటంనేని రాజేశ్వరరావు, దొడ్డపునేని రవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే ఖమ్మం అభివృద్ధి

- **అది కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ గెలవాలి**
- **అందుకోసం నియోజకవర్గ ప్రజలు నాకు మెజార్టీ ఇవ్వాలి**
- **బయటి వ్యక్తులెవరూ ఖమ్మంపై ఇంత ప్రేమ చూపించరు**
- **ఖమ్మం నగర ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్**



రోడ్ షోకు హాజరైన బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, అభివాదం చేస్తున్న పువ్వాడ అజయ్

ఖమ్మం, నవంబర్ 17: సీఎం కేసీఆర్ సహకారం వల్లనే ఖమ్మం నియోజకవర్గం ఇంతలా అభివృద్ధి చెందిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ అభివృద్ధి మరింతగా కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అందుకోసం నియోజకవర్గ ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనకు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ఖమ్మం నగరంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. 53, 54, 55, 56 డివిజన్లలో విస్తృత ప్రచారాలు, రోడ్‌షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఇక్కడి వాడినని, అందుకే ఇక్కడి ప్రజలు తనను రెండుసార్లు గెలిపించారని గుర్తు చేశారు. అందుకే ఖమ్మంపై ఉన్న మమకారంతో తాను ఈ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు. కానీ బయటి వ్యక్తులెవరూ ఖమ్మంపై ఇంత ప్రేమ చూపించలేరని అన్నారు. ఖమ్మం నియోజకవర్గం మరింత ప్రగతి సాధించాలంటే ఇక్కడ బీఆర్ఎస్ విజయం సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఖమ్మంలో కాకరకాయలు కూడా పంచని వాళ్లంతా ఇప్పుడొచ్చారని, ఎన్నికల వేళ ఎన్నో కహానీలు చెబుతున్నారని విమర్శించారు. అభివృద్ధిని కాంక్షించే వాళ్లెవరో, వెన్నుపోటు పొడిచే వాళ్లెవరో నియోజకవర్గ ప్రజలు గమనించాలని కోరారు. ఒకప్పుడు కనీస సదుపాయాలు లేని ఖమ్మాన్ని తానే తీర్చిదిద్దానని, అన్ని జిల్లాలకు ఆదర్శంగా నిలిపానని అన్నారు. లకారం ట్యాంక్‌బండ్, ఐటీ హబ్, పార్కులు, ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశానని వివరించారు. ఇవే గాక నూతన బస్టాండ్, ధంసలాపురం ఆర్వోబీ, నూతన మున్సిపల్ కార్పొరేషన్ భవనం వంటివన్నీ కళ్లముందే కన్పిస్తున్నాయని అన్నారు. మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి తనకు అధిక మెజార్టీ అందించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మేయర్ పునుకొల్లు నీరజ, కూరాకుల నాగభూషణం, మోతారపు శ్రావణి, సుధాకర్, పైడిపల్లి రోహిణి, సత్యనారాయణ, చిరుమామిళ్ల లక్ష్మి, నాగేశ్వరరావు, కర్నాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కళ్లముందున్న అభివృద్ధిని చూసి ఓటేయండి

**జూలూరుపాడు ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్**



మాట్లాడుతున్న బానోత్ మదన్‌లాల్

జూలూరుపాడు, నవంబర్ 17: నియోజకవర్గ ప్రజలందరూ కళ్ల ముందు జరిగిన అభివృద్ధిని చేసి ఓటు వేయాలని బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ కోరారు. కేవలం ఎన్నికల సమయంలోనే వచ్చి చెప్పే కల్లబొల్లి మాటలకు, ఇచ్చే గ్యారెంటీ హామీలకు మోసపోవద్దని సూచించారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిత్యం పనిచేసే వాళ్లను ఎల్లప్పుడూ ఆదరించాలని కోరారు. జూలూరుపాడు మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. సాయిరాంతండా, దండు మిట్టతండా, పడమట నర్సాపురం, మాచినేనిపేటతండా, చింతల్‌తండా, కరివారిగూడెం, కొమ్ముగూడెం, గురువాగుతండా, దుబ్బతండా, కాకర్ల, మాచినేనిపేట గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు, మహిళలు ఆయన ఘన స్వాగతం పలికారు. బొట్టుపెట్టి మంగళహారతులిచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో తెలంగాణను ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. దీంతో తెలంగాణ మాడల్‌ను దేశంలోని అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని అన్నారు.

# బీఆర్ఎస్‌తోనే తండాల సమగ్రాభివృద్ధి

**తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే..**

**పాలనా వికేంద్రీకరణ వల్లనే పల్లెల్లోనూ మౌలిక వసతులు..**

**తిరుమలాయపాలెం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ**



జూపెడలో పార్టీలో చేరినవారితో కందాళ ఉపేందర్‌రెడ్డి

తిరుమలాయపాలెం, నవంబర్ 17: బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే తండాలు సమగ్రాభివృద్ధిని సాధించాయని పాలేరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. 500 జనాభా దాటిన గిరిజన తండాలను, ఆదివాసీ గూడెలను పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. పైనంపల్లి, దారవత్‌తండా, హేల్‌తండా, జూపెడ, బంధంపల్లి, బీరోలు, ఏలువారిగూడెం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకే పాలన బాధ్యతను అప్పగించిన ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కారు మాత్రమేనని స్పష్టం చేశారు. పల్లెప్రగతి సహా అనేక ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రతి నెలా పంచాయతీలకు అభివృద్ధి నిధులు అందించడం వల్లనే పల్లెల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. పాలన వికేంద్రీకరణ వల్లనే నేడు మారుమూల పల్లెల్లోనూ మౌలిక వసతులు సమకూరాయని అన్నారు. మారుమూల తండాల్లోనూ నేడు బీటీ రోడ్లు, సీసీ రోడ్లు ఏర్పాటయ్యాయంటే అది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజలందరూ ఈ అభివృద్ధిని గమనించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బాషబోయిన వీరన్న, దేవరం దేవేందర్‌రెడ్డి, వాంకుడోత్ శ్రీను, శంకర్‌నాయక్, వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణ, ఏనుగుల మాలతి శ్రీధర్, దొడ్డ స్టాలిన్‌రెడ్డి, నిమ్మల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లోకి 12 కుటుంబాలు..**

జూపెడ గ్రామంలో స్వేరోస్ జిల్లా ఉద్యక్షుడు జినక వెంకటేశ్వర్లు, మట్టే యలేందర్, నిమ్మల నర్సింహారెడ్డితోపాటు 12 కుటుంబాల వారు ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

# 'మధిర'లో గులాబీ జెండా ఎగరేద్దాం

- **ఢిల్లీకి, హైదరాబాద్‌కు చక్కర్లు కొట్టే కాంగ్రెస్ అభ్యర్థి వద్దు**
- **రాత్రివేళల్లో దొంగ ప్రచారాలు చేసే వాళ్లకు బుద్ధి చెప్పండి**
- **పల్లె వెలుగు బస్సులాంటి నన్ను ఈసారి ఆశీర్వదించండి**
- **బోనకల్లు ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు**



జానకీపురంలో ప్రదర్శన నిర్వహిస్తున్న అభ్యర్థి కమల్‌రాజు

బోనకల్లు, నవంబర్ 17 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరేద్దామని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు పిలుపునిచ్చారు. గెలిచాక నియోజకవర్గంలో ఉండకుండా ఢిల్లీకి, హైదరాబాద్‌కు చక్కర్లు కొట్టే కాంగ్రెస్ అభ్యర్థి వద్దని, స్థానికంగా ఉండని ఆ పార్టీ అభ్యర్థితో అసలు ఏ ప్రయోజనమూ లేదని అన్నారు. తామంతా పగటి వేళల్లో ధైర్యంగా ప్రచారం చేస్తుంటే.. కొందరు మాత్రం రాత్రి వేళల్లో వచ్చి దొంగ ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. అలాంటి వారికి బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బోనకల్లు మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. సీతానాగారం, జానకీపురం, పెద్దబీరవల్లి, చిన్నబీరవల్లి, రామాపురం, నారాయణపురం, రావినూతల గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమ పథకాలను గమనించి ప్రజలు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. గత ఎన్నికల్లో తాను ఓటమి చెందినప్పటికీ స్థానికంగానే ఉంటూ ఇక్కడి ప్రజల కష్టసుఖాల్లో తోడనీడగా నిలుస్తున్నానని అన్నారు. కానీ గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి గెలిచిన భట్టి విక్రమార్క మాత్రం తన రాజకీయ స్వార్థం కోసం ఢిల్లీ, హైదరాబాదుల్లోనే ఉంటున్నారని దుయ్యబట్టారు. భట్టి హైటెక్ బస్సులాంటి వాడని, ఎక్కడా ఆగడని విమర్శించారు. తాను మాత్రం పల్లెవెలుగు బస్సు లాంటి వాడినని, చెయ్యెత్తిన ప్రతి చోటా ఆగుతూ ప్రజల బాధలు తెలుసుకుంటూ వెళ్తుంటానని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు బంధం శ్రీనివాసరావు, చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కరివేద సుధాకర్, కొనకంచి నాగరాజు, చిలకా నాగరాజు, కతారు నాగేశ్వరరావు, తోటకూర అనంతరాములు, కాకాని శ్రీనివాసరావు, సూర్యదేవర సుధాకర్, పేరబత్తిని శాంతయ్య, చెరుకు రామకృష్ణ, నాగేశ్వరరావు, తొండపు వేణు, గుడిపూడి రామకృష్ణ, కొమ్మినేని బాబురావు, బానోత్ కొండా, వేమూరి ప్రసాద్, ముడావత్ సైదా, బోయినపల్లి మాధవరావు, తాళ్లూరి ప్రేమానందం, యనమద్ది శ్రీనివాసరావు, రెడ్డెబోయిన ఉద్దండు, బొమ్మనబోయిన చంద్రం, సయ్యద్ మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.